# అంగుడు పొద్దు

"ఏమాయ్ మల్లయ్యా పట్నంబోయినవేమో? ఎప్పుడస్తివి? ఏమేం జూసచ్చినవు? మీసబ లెట్ల జరిగెగింత జెప్పవ్?" పనిదీరి కూకున్న పటేలు మల్లయ్యా నడిగిండు.

"ఏం జెప్పమంటవ్ పటేలయ్యా, మా పెద్ద సబ జెప్పిందు. అబ్బ ఏం జనం ఏం జనం? ఓ పెద్ద తీరుతమోలె ఉన్నదనుకో."

"ఎంతసేపాయె నువ్వచ్చి, బుక్కెడంత సల్లపడే వత్తన్నవా?"

"ఇంటికోయి సల్లపడే వత్తాన్న బుక్కడు, గింతగ్గిపుల్లుంటిత్తారు సుట్టేసుకుంట"

పటేలయ్యా అగ్గిపుల్ల యియ్యంగనే సుట్ట మీద అగ్గివట్టుకోని, మోకాల్లకు రుమాలు జుట్టుక, కచ్చీర్ల కూకున్న మల్లయ్యా సుట్ట దాకుల్లంట చెప్పతాండు, తాను పట్నంల జూసివచ్చిన పెద్ద సబ సంగతి.

"నాలుగు రోజుల ముందుగనె నేనీ ఊల్లకెల్లి ఎల్లిపోయిన్నా? నా అసుంటోల్లు ఓ యాభై, మందచ్చింరు... మేమందరం గలిసో రెండెకరాల మైదానం సాపుజేసుట్ల దలిగిసం. అస్లున్న ముల్లు పల్లేరుగాయలు ఏరి, గడ్డిజెక్కి, ఊడ్చి ఆ మైదాన్ల ఓ పేద్ద పంది రేసినం. తాటికమ్మలు గొట్టుకచ్చి పెద్ద పెద్ద తిడకల్లి కట్టినం. అచ్చేటోల్లందరికోసం ఏరేరు పాకలేసినం. పెద్ద పెద్ద బొమ్మలు పటాలు పరదాలు గట్టి సర్గమోలిగె జేసిన మా మైదానాన్ని. అంతకు ముందాడ పందులు మేసెటియి. పందిర్లేసినమోలె బంగలాల్లగూడ అంత సుకముండదనిపించింది. సర్గమే అనుకో. రాత్రనక పగలనక, యాల్లపూంట నిద్దర్లేక యాల్లకూడులేక పనిజేత్తే రేపు సబసంగ అన్ని తయారైపోయినయి. ఆనాడు మాత్రం కంటికి కూరుకు గాని చ్చింరా? ఆగుల పంటఉర్కి ప్రరెడ్డియమనిరి. ఎండకాలమాయె అచ్చేటోల్లందరికి నీళ్లెట్ల? ఇంజన పెట్టి పంపుల్లోని ప్రరెల్ల నుంచి పోకల్లకు నీల్లు దెస్తిమి. ఇగ సబ నాడు. ఆ పంటిట్ల కూకుండి ఆల్లు జెప్పే మంచిమాటలేమన్న ఇందామంటె సాగనిచ్చింరా? అచ్చిన పెద పెద్ద దొరలు ఆశల్లకెల్లి పంపుల్లచ్చిన ఉడుకునీల్లు దాగటోల్లు గాకపోయిరి. పెద్ద పెద్ద కొత్త కడవలు దెచ్చి నీల్లునింపి పెట్టినం. ఓ నూరు కొత్తకడవలు నింపుడుం రోజు తెల్లారంగనే. ఇగ సబ మొదలయితదనంగ మాత్రం ముమ్మల్నందర్ని పనిడిసిపెట్టి ఆల్లతోని రమ్మన్నరు. ఊరవతలిదాంక మేమూ ఊల్లోల్లు, అందరంగలిసి పోయినం. ఆయిన పేరేందో ఆ పెద్ద దొరచ్చిండు. ఆనాడు మన కచ్చీర్ల కొయిదం గొట్టలే? ఆ కొయిదంల ఉన్న దొర. ఆయిన్ని పందిట్లదాంక 'జై' 'జై' అనుకుంట దెచ్చినం. పందిట్లకొయినె అకుగు పెట్టంగనే ముమ్మలను దోలుకోని అంటకాడికి దీసుకపోయిరి. ఆడ నీల్లు

## సురవహౌళి

నింపుడు, ఇత్తారేసుడు, ఇత్తార్లు దీసుడు' ఊడ్చుడు దీంతోనె సరిపాయె ఒక్క మాట సబల జెప్పిందింటె ఒట్టు. రోజు ఎంతమంది దింటాండిరో ఏమొ? అంతమంది యాడ్నుంచి అచ్చింరో ఏమొ? ఒక్కొక్క బంతికి మున్నూరుమందిదాంక లేత్తాండిరి. అసుంటియి పూటకు ఇరువయి బంతుల్లేసేటియి. బంతికి కూకుండంగనే ఇత్తారేసుడు; ఆల్లందరికి నీల్లుపోసుడు, ఆల్లు లేవంగనె ఆ ఇత్తార్లు దీసుడు. మల్లా ఇంకోగబంతి. ఇట్ల యిరువయి బంతులేసెటాల్లకు పొద్దంగు. మేం బుక్కెడు దిని లేస్తుం. సుట ఓబుక్క దాగుతుమొ లేదొ మల్ల మొదటిబంతోల్లు ఇంకో పూటకు తయారవుదురు. ఇగప్పుడు దీరాలె. అందరు రెండుపూటలు తినెటాల్లకు నాత్తిరి రెండు జాములౌ. ఇట్లసబ జరిగిన మూడురోజులు పెద్దపెద్ద దొరలచ్చి మంచి మంచి మాటలు జెప్పతాంరనేగాని, ఒక్క మాటిన్నపాపాన పోలేగు. అన్నందుకు ఆకరునాడు, అదేం సబనో రెండు జాముల్నాత్తిరి మొదలు పెట్టింరు. ఆ నాత్తిరి పోదామన్నా పందిట్లకు పోనియ్యకపాయిరి కరెపట్టుకోని ఎవడో లోపలకుపోయె పోగాడు అడ్డగిచ్చె. లోపలికెల్లి ఎవలో ఉరికచ్చి నన్నాడ జూసి, బల్లమీద జంపుకొనాలు దులుపామన్నని, నన్ను దోలుకపాయె. న్యాలమొ అన్యాలమొ, జంపుకొనాలు దులుపవోయినోన్ని ఇగాన్నే కూకున్న. మొట్టమొదలు ఎవలో ఒగాయినె, కండ్ల కద్దాలు బెట్టుకున్నడు, హరిదాసోలిగె శెల్లా గప్పుకున్నడు; లేసి పుత్తకాలు రాసెటోల్లకని ఏమేమొ జెప్పిండు. పుత్తకాలల్ల దరిద్రుల కతలుండాల్నట. ఎవడు జదువతడు పటేలా? మరి మాకేమొ సదువే రాకపోయె. సదువచ్చినోల్లేమొ దరిద్రులు గాకపాయిరి. అయినా ఆయినె పుత్తకాలు రాసెటోల్లకు జెప్పిండు, ఇని ఆల్లు సప్పట్లుగొట్టింరు, నడుమ నాకెందుకు, ఆ మాటజెప్పి ఆయినె గుకుండంగనె ఇగ పాటలు జగువుడు మొదలు పెట్టింరు. సుక్క వొడిసెదాంకొ దెగలేదు. ఒకొక్కక్క లేవత్తరు. ఒకటో రెండో పాటలో పద్దాలో జదువుతరు. దిగుతరు,

(56-వ పేజీ చూడండి)




NEVER AT SO LOW PRICE
High Class Machine Swiss Made
GTD. 10 YEARS.
WATERPROOF
Size 10½
No. 5



15 Jewels Stainless Steel Case 40/-
15 Jewels Non Water Proof 32/-
5 Jewels Rolled Gold Case 22/-
GERMAN POCKET WATCH 10/-
CATALOGUE FREE ON REQUEST
MODELPEN SUPPLIERS
POST BOX NO. 6722 CALCUTTA

# ★ అంగుడు పొద్దు ★

(25-వ పేజీ తరువాయి)

డిగినోడు మల్ల ఎక్కుడు. ఇట్ల తెల్లారగట్ల దాక జదివినోడు మల్ల జదువకుండ జది వింద పాటలు. నాత్తిరాయె ఏం పనిలేక పాయెనని పోయికూకున్న. తపుల, తాలం, ఆర్మోని, మద్దెల, ఏది లేకుండనె జదువు తాంరు. ఒగలో రాగంల జదివితె ఇంకో లింకో రాగంల జదివిరి. అయ్యన్ని అల్లు గట్టిన కయిత్తాలట. అయితే రాగంలేకుండ జదువాన్నా? మనూరు పొట్టిలింగడు కయిత్తం గడితె ఏం కమ్మగ జదువుతడు. తాలం లేకపోతే మానాయె చేతులున్నయి గదా? చప్పట్లు గొడితె అరిగిపోతాయి? పాటంత అయిపోయినాంక అందరు గొడ్త లేమె చప్పట్లు? తాలం గలిసెటట్లు అల్లకు గొట్టరాదా?" ఎరుకలేని మల్లయ్యా పటే లయ్యకేమన్న ఎరుకనేమొ అని అడిగిండు.

"కాదోయి పిచ్చిమల్లయ్యా, అంతయి పోయిన మాలిగె చప్పట్లు గొడితె, అల్లు చదివింది మంచిగున్నదన్నట్లు" పట్నం పోయిన మల్లయ్యకు తెలువ జెప్పిండు పల్లె టూరు పటేలు. "గట్లనా? మరె అన్నిటికి గట్లనె కొట్టింరు, అన్ని మంచిగున్నయ నేనా? ఏమొ అల్లుగొట్టిన కొద్ది నేను గొట్టిన. దొమ్మరాట జూడంగ గొట్టినట్లు. తెల్లారగట్లదాక అట్లనే పాటలినుకుంట గూకున్న. ఇగ తెల్లారినమాలె అందరు ఎల్లపోతాంరు అందరికి విస్తర్లు గట్టాలె. అల్లవిస్తర్లన్ని లారీలల్లనింపి ఆల్లందరిని లేస నకు సాగదోలెదాంక, నిద్దురపోలె. ఆల్లంద రెల్లిపోంగనె ఆనాడు నాత్తిరిదాక పండెల్లి చ్చుట్ల బెట్టింరు. ఒక్క పూటల అంతఇచ్చి పెట్టినం. నాలుగురోజులు కట్టపడి తయారు జేసిన పంధిరి ఇచ్చుడుకు దప్ప మాకేంధ కక్కరికచ్చినట్లు?" మల్లయ్యడిగిన ఈ పెద్ద ప్రశ్న. "— వేడుక బొమ్మరిండిసుకలో బాగొప్ప నిర్మించి" పటేలయ్యనీ పద్దం జదివెటట్లు జేసింది. ఏకొ మనకోసం రజా కార్లోల్లను ఎదుర్కొని రాజ్జం సంపా యించిపెటి సబలు జేసుకుంటున్న పెద్ద పెద్దగ సదువుకునోల్లకు మేం జేయగలిగినంత రెక్కలకట్టం జేత్తనే ఉన్నం. పసంత అయిపోయినమాలె నాలుగు జొన్న రొట్టెలు సద్దిగట్టిచ్చి సాగదో లింరు? మల్లయ్యా జెప్పిన సబసంగితి పటేలయ్య బాగానే ఇన్నడు కాని పటే లయ్య యినాలనుకున్నది, సబల జెప్పిన మాటల సంగతి, అది మల్లయ్యకేమెరుక? ఇంతలకె "ఏం పంతులుగారూ? అంతా బాగేనా?" అనుకుంటచ్చిండు ఆ వూరి అయ్యోరెంకయ్య. అయ్యోరెంకయ్యగూడ సబజూడపోయిండు పట్నం. మల్లయ్యంత ముందుగ పోలేదుగని, మల్లయ్యకంటె ముందుగనే వచ్చిండు. "ఎంకయ్యా పంతు లోటి ఇయ్యాలేపు మాటే బంగారమయి పోయింది మల్లయ్యా, పట్నాలకుపోతాండు సబలల్ల దిరుగుతాండు. మన సంగతే మరచి పోతాండు." పటేలయ్య. తాను ఎంకయ్యా పంతులుకిచ్చిన దానాలన్ని యాదికిచ్చె టట్లన్నడు "మీరుగూడా అలాగే అంటెట్ల పటేలుగారూ? మీ నీడన్నే మేం బతు

కులు వెళ్ళబోసుకుంటు ఉంటి
మల్లయ్యా ఏంది? మీరందరి
బతుకు. మిమ్మల్లను మరచి
నక్క విసయం జూపిచ్చు
అయ్యోరు. "ఏదో అట్లన్న
సబలకుపోతివి సంగతులు జెప్ప
నడుగుతె ఇంతసేపు (ఏమె
అల్లు జెప్పిన మాటలు ఒక్కటి
కోరికదీరని పటేలు ఎంక
డీమాటు.

"ఐతె అయ్యగారూ వి
నారుంగ్రని పట్నం సబలకు?
వచ్చి కలువకుండ పోతె
మల్లయ్యా అడిగిండు. "ఆ
జూచిన. నువ్వు నాకు మాకన
నన్ను జూళ్లేగు" అయ్యగా
మీదనే. తప్పంత మోపాల్న
"నేను కూసుకుంటె నూడ
నోల్లు మీరన్న పిలుత్తె మాట్లా
మల్లయ్యడిగిన సవాలుకు అర
దగ్గర జవాబు లేదు. అర
పాపం పట్నంల మలయ్య
య్యాల్లని మా అనుకున్న
చుట్టున్న సోపతి గాన్లు నల్ల
మల్లయ్యతోని మాట్లాడుతాం
తరేమొననిపిచ్చి ఊరుకున్న
మల్లయ్యకు జెప్పటానికి ఎం
రెట్ల స్తది? ఎంకయ్యా జవాబి
టోల్లకు మల్లయ్యకు గొంత
అయింది. తనను తనూరి ఎంక
చూపు జూసిండను కసెటాల్ల
కొనకుండ బుద్దిగాలె. పొద్దంగ
య్యకు ఇంట్లనాగండ్లు గట్ట జ
ఈడుం బె ఇగ ఎంకయ్యా
సంగతి ఇనాలె. పట్న
బోయిండో ఆ సబల సంగ
బోయినా అందని సబలసంగ
డెందుకు?

మల్లయ్యా అన్నం జెల్లిపోం
అంగుతుంటె తల్లి కడుపులకు

## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(**Diabetes**) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే. దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆపన్నమౌతుంటారు. డినికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయటకు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచ పుండ్లు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవ సరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కర పత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు
ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,
పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

"డాక్టరు పాల్ గారి లో
కంటిలో పువ్వు వగైరా కంటిజబ
సిద్ధమైన నమ్మకము, నిరపాయ
కంటిచూపు వృద్ధి చేయును. 1
2 డ్రాములు రు 3/-; 4 డ్రామ
అప్పా & కంపెనీ
286, నేతాజి సుభాస్‌చంద్రబోస్‌రో